# GOVERNMENT ORIENTAL MANUSCRIPT LIBRARY
# INDEXING FOR TELUGU MANUSCRIPT

| Sl. | Particulars | Details |
|---|---|---|
| 1 | Language | TELUGU |
| 2 | Material | Paper Mss. |
| 3 | Bundle Number | TEL B 0784 |
| 4 | Work Number | R 2587 |
| 5 | Page No ( From... To) | 1 to 8 |
| 6 | Name of the Work | BRAHMA TATTVA SUBHODINI |
| 7 | Subject | BRAHMA |

1. Brahmatattvasubōdhini. R 2587
Copied from R. 1534. Pages. 1-14

2. Dattātrēyadvātrimśati. R. 2588
Copied from. R. 1536. Pages 15-20.

(1961-62)

బ్రహ్మతత్త్వసుబోధిని.

R. 1534.

—

1. Brahma Tattva Subodhini — 1-14 Pages
2. Dattathreya Dwatrimsati — 15-20 "

# (బ్ర)హ్మతత్త్వసుబోధిని.

-・-

(శ్రీ)రస్తు: శుభమస్తు:-

హరి: ఓం:-

శివౌ గణేశస్కందౌ చ లక్ష్మీనారాయణౌ తథా
వాణీ హిరణ్యగర్భౌ చ నౌమి స్వాభీష్టసిద్ధయే .. 1

(బ్ర)హ్మవిద్యాసంప్రదాయప్రవర్తకులైన గురువులను వేదఋషులను సద్భక్తిచేత నమస్కరించి లోకములో కొందరికే కాక అనేకజన్మములు చేసిన పుణ్యములచేత పరిశుద్ధమగు మనస్సు కలిగి సంసారబంధమోచన వలన కోరిన జనులకు మోక్షప్రదమైన (బ్ర)హ్మతత్త్వసుబోధిని అను ప్రకరణము చేసెను. — 2

ఈ ప్రపంచము పుట్టకముందు ప్రారంభమందు శివస్వరూపము. అప్పుడు శివుడు కాని మరియేమియు లేదు. శివుడు సర్వజ్ఞానానందస్వరూపుడు. ఆతడు జననమరణములు లేనివాడు. వేదపురాణాదులచేత తెలిసికొనదగినవాడు. ఆయన లేని చోటు లేదు. శివుని యందు కాంతివలె ప్రకృతి అనెడు శక్తి అభేదముగా వెలుగుచున్నది. ఆలాగు వెలుగబడ్డదైతే దాని స్వరూపము కాని వేరు స్వరూపము లేదు.

శివుడు ప్రపంచరూపముగా వెలుగబడుటకు కారణము గనుక మాయ అనబడును. సర్వజ్ఞానంద స్వరూపము కప్పి తెలియబడకుండా చేయుటచేత తమస్సు అనంబడును. శివజ్ఞానమనేటి విద్యచేత నశించునదౌటచేత అవిద్యయని పిలువబడును.

సంసారమోహమును చేసెడిదగుటచే మోహము అనబడును. జ్ఞానవిరోధి యగుటచేత అజ్ఞానమనబడును. సద్రూపమైన శివునికి విలక్షణమగుటచే అసత్తు అని పిలువబడును.

ప్రపంచమును పుట్టించినదగుటచేత కారణమనబడుచున్నది. ప్రపంచమునవే స్పష్టముగా నిట్లుగనకి తెలియబడకపోవుటచేత అవ్యక్తమనబడును. అనాది, సత్త్వరజస్తమోగుణములు గలది సత్తు కాదు. అసత్తుకాదు. సదసత్తుకాదు. భిన్నము కాదు. అభిన్నము కాదు. భిన్నాభిన్నము కాదు. సావయవము కాదు. నిరవయవము కాదు. ఉభయరూపము కాదు. దీని స్వరూపము ఇట్టిదని ఎవరికి నిరూపించి చెప్ప శక్యము కానిది. బ్రహ్మజ్ఞానము చేత నశించునది.

ఆవరణవిక్షేపశక్తులు గలది. ఆవరణశక్తిచేత బ్రహ్మను ఆవరించి విక్షేపశక్తిచేత ప్రపంచమును పుట్టించెను. ఈశక్తితో కూడియుండక శివుడు ఒకడే నిబియ్యము మొలకను పుట్టించలేనట్లు జగత్తును పుట్టించలేడు. ఈశక్తి శివునితో కూడియుండక బియ్యములు లేనట్లు ఊకవలెనే ప్రపంచమును సృష్టించలేదు. ఈశక్తితో కూడిన శివుడు ప్రాణుల యొక్క కర్మములను సహాయముగా చేయుచు తానే ప్రపంచమును పృథివీ జలాదులను సహాయము చేసికొని అంకురమును సృజించినట్లు జగత్తును సృష్టించును.

ఈలాగానున్నప్పుడు కాసిన పైరు గింజలు మొలకలను సృజింపవేనట్లు కర్మములు పండిననే కాని ప్ర



పంచమును సృష్టింపదు. ప్రపంచము ప్రవాహానాది గనుక పూర్వకల్పమందు చేసినట్టి ప్రాణుల యొక్క కర్మములు మాయాశక్తియందు వాసనారూపముగా వెలయుచున్నవి. ఇట్టి మాయాశక్తితో కూడిన శివుడు ప్రాణులయొక్క కర్మములు పండువరకు లోపల తరంగములులేని సముద్రమువలె నుండును.

మాయలోనున్నట్టి వాసనారూపములగా ప్రాణి కర్మములు పండినవెనుక వర్షాకాలమందు పుడమినిశ్చలము లతో కలిసిన విత్తనములు మొలకను పుట్టించుచున్నట్లుగా పుట్టును. ఇట్టి సంకల్పముతో కూడిన శివుడు గాలి వీచునప్పుడు కదలుచుండిన సముద్రమువలె యుండును.

అప్పుడు పరాశక్తి చిచ్ఛక్తి అనబడును. ఈ చిచ్ఛక్తి సర్వజ్ఞానానందస్వరూపమైన శివుడే కాని వేరే కాదు. శివశక్తులు ఒకటైనప్పటికి భేదము లేదని తెలియబడుటకొరకు కరగిన నెయ్యి గడ్డకట్టి తానే ముద్దయైనట్లు, లీలావిగ్రహమును ధరించి అర్ధనారీశ్వర అవతారమును దాల్చెను.

మాయయందు ఉబ్బిన వరకు శాంతదానియందున్న సత్త్వరజస్తమోగుణములు వయఃకాలమందు బకరిదనములు ఉద్భూతమైనట్లు ఉద్భూతమాయెను.

ఇట్టి మాయతో కూడిన అర్ధనారీశ్వరుడు జగదాకారము. అవ్యక్తము వీనిచే పడును. ఈశ్వరుడు అనబడును.

ఈశ్వరుడు సృజించగల ప్రాణులను వారి వారి కర్మములను బాగ గ్రహించి సాధనశరీరములను సృష్టించదన

పని తోడి భాగవద్రూపులైన మన్వెప్పగా తెలిసికొని సర్వ
జ్ఞుడై యంత్రకారకులుగా సృజించెనని విచారించెసి
ఈక్షితుడాయెను.

ఆ వెనుక మాయయందు సత్వరజస్తమోగుణ
ములు గర్భములో శిశువు కదలినట్లు లోపల బెంటగలుగు
ను. లోపల రెండగు గుణములను గల మాయ మ
హత్తత్వమనబడును. ఈ మహత్తత్వము అవ్యక్త
ములవలన వినిర్గించును.

తరువాత మాయ గుణములు బహుటములుగా బై
ట తెలుపడును. శిశువు పుట్టినట్లు బయటపడు
గుణములను గల మాయ అహంకారమనబడును.

ఈ అహంకారము మహత్తత్వమువలన పు
ట్టును. ఈ అహంకారము శుద్ధసత్వప్రధానమైనమా
య యనబడును. మలినసత్వప్రధానమై అవిద్య
యనబడును. తమఃప్రధానమై అజ్ఞానమనబడును.

మాయ యొక్క రజస్తమస్సత్వ గుణముల వలన
బ్రహ్మవిష్ణుమహేశ్వరులను సృజించెను. బ్రహ్మకు
రజోగుణము, శరీరము సృష్టిసాధనము నున్న, విష్ణుకు
తమోగుణము, శరీరము సత్వగుణము, పాలనసాధ
నము నున్న, మహేశ్వరునకు సత్వగుణము. శరీరము
తమోగుణము, సంహారసాధనము నున్నా! ఈ విధముగ్గా
త్రిమూర్తులను సృజించెను. అజ్ఞానము వల్ల ఆకాశాది జడ
ప్రపంచము పుట్టెను. ఈ ప్రపంచమునకు జ్ఞానము,
అజ్ఞానము ఉంటవిరదు. ఈయుద్దరు కారణాలు.
పుట్టేది కారణము. పుట్టించేది కారణము నున్న, నిమి
త్త కారణ ఉపాదానకారణము. అని కారణములు



రెండు విధములు. కారణములో కలియక బయలు నాడు.
ఏది పుట్టించెనో నిమిత్తకారణము. కుమ్మరివాడు ఘట
మునకు (వలెనే) నిమిత్తకారణము. కారణములో విశేష పుట్టించేది
ఉపాదానకారణము. మన్ను ఘటమునకు ఉపాదాన
కారణము.

వివర్తోపాదానము పరిణామ్యుపాదానము.
అని ఉపాదానకారణము రెండు విధములు. తన స్వరూ
పము వదలిపెట్టక కార్యరూపముగా తోచేది వివ
ర్తోపాదానము. తన స్వరూపమును విడిచి కా
ర్యరూపము పొందేది పరిణామ్యుపాదానము.

మట్టి ఘటమునకు పరిణామ్యుపాదా
నము. ప్రపంచమునకు మాయ పరిణామ్యుపా
దానము బ్రహ్మ వివర్తోపాదానము. నిమిత్తకార
ణము బ్రహ్మయే. ఇట్లు మాయ అజ్ఞానము వలన బ్ర
హ్మవలన ఆకాశము పుట్టెను. ఆకాశమందు సత్వ
ము బ్రహ్మము ఉంచి, అవ్యక్తరూపమైనది సత్వ
రజస్తమోగుణములు అజ్ఞానాంశములు మొదలగునవి
యూలోకనన తెలిసికొనవలెను.

ఆకాశము వలన వాయువు పుట్టెను. వాయు
వు వలన తేజస్సు పుట్టెను. తేజస్సు వలన అప్పు పుట్టెను.
అప్పువలన పృథివి పుట్టెను. ఈ ఐదు భూతము
లు సూక్ష్మభూతములు. పంచతన్మాత్రలు అనబడును.

ఆకాశమునకు శబ్దగుణము సదాశివుడు
దేవత, వాయువునకు శబ్దస్పర్శములు గుణములు.
ఈశ్వరుడు దేవత. తేజస్సునకు శబ్దస్పర్శరూ
పములు గుణములు, రుద్రుడు దేవత

అప్పులకు శబ్దస్పర్శరూపరసాలు గుణములు విష్ణు ప్రదేవత. పృథివికి శబ్దస్పర్శరూపరసగంధాలు గుణము లగును. బ్రహ్మదేవత యగును.

పంచతన్మాత్రల యందున సత్వాంశలలో కొంచము కొంచము సత్వాంశను పుచ్చుకొని ఆయా అంశలు కలిసి కొంచెముగా రజో అంశను ఉపష్టంభకము చేసి బుద్ధి సృజించెను. ఈ బుద్ధిని విజ్ఞానము అహంకారము అంతఃకరణము అందురు.

అద్దమువలె నిర్మలమైనది గనుక ఆత్మప్రతిబింబమును గ్రహించి చేతనమైనది కర్తృత్వ భోక్తృత్వములు కలది. ఈ బుద్ధి ఆత్మయందు కల్పితము గనుక ఆత్మ దీనిలో కలిసి వేరుగా తెలియబడక తన ప్రకాశమును దీని యందు దీని కర్తృత్వములను, భోక్తృత్వములను తన యందు ఆభాసించు కాని, ఇనుముతో కలసిన అగ్నిని బోలి దాని ధర్మములను పొంది సంసారి ఆయె, ప్రమాత ఆయె సకల వ్యవహారాలకు కర్త అయెను.

వేరుగా పంచతన్మాత్రల యందున్న సత్వాంశలను ఆయా దింతని కూర్చి రజస్సును మనస్సుల చేత ఉపష్టంభన చేసి మనసును సృజించెను.॥

దీనిని అంతఃకరణము చిత్తము అహంకారము బుద్ధి చేతస్సు అందురు. ఈ మనస్సు సముద్రము తరంగములను పుట్టించినట్లు సంకల్పవృత్తులను పుట్టించుచుండును. ఈ వృత్తులలో నాలుగు వృత్తులు ప్రధానములు. సంశయ వృత్తి మనస్సు. దానికి చంద్రుడు దేవత. నిశ్చయ వృత్తి బుద్ధి. బృహస్పతి దేవత.



అహం వృత్తి అహంకారము. దానికి రుద్రుడు దేవత. విచారవృత్తి చిత్తము. క్షేత్రజ్ఞుడు దేవత. ఈ నాల్గు వృత్తులు జ్ఞానములు.

సత్వగుణము అధికమైనప్పుడు జ్ఞానసుఖదయాక్షమాది వృత్తులు పుట్టును. రజోగుణము అధికమైనప్పుడు కర్మప్రవృత్తి కామాది వృత్తులు పుట్టును. తమోగుణము అధికమైనప్పుడు క్రోధ ద్వేష దంభాది వృత్తులు పుట్టును. పూర్వపు సుఖాదులును బయటి రూపాదులును, ప్రమాణాలచేసి కానుటకు సాధనము మనస్సు. దీనికి హిరణ్యగర్భుడు దేవత. బంధమోక్షములకు కారణము అగును.

ఆకాశసత్వము చేత శ్రోత్రమును సృజించెను. స్థానం కర్ణాలు. దిక్కులు దేవత. శబ్దము విషయము. వాయువు సత్వము చేత త్వగింద్రియము పుట్టెను. స్థానము సర్వశరీరవ్యాపి చర్మము. వాయువు దేవత. స్పర్శ విషయము. తేజస్సు సత్వం చేత చక్షురింద్రియము పుట్టెను. స్థానము నేత్రములు. అందుకు ఆదిత్యుడు దేవత. రూపము విషయము. జల సత్వముల చేత రసేంద్రియము పుట్టెను. 14

స్థానం జిహ్వాగ్రము. వరుణుడు దానికి దేవత. రసము విషయము. పృథివి సత్వము చేత ఘ్రాణేంద్రియము పుట్టెను. స్థానము నాసాగ్రము. అందుకు పృథివి దేవత. గంధము విషయము.

ఆకాశ రజో అంశము చేత వాగింద్రియమును పుట్టించెను. స్థానము [illegible]. అందులకు దేవత వహ్ని.

గుణించవలసిన విషయములు. వాయు రజో
అంశచేత పాణేంద్రియములను సృష్టించెను. అందువలన
ను అరచేతులు. ఇంద్రుడు దేవత. ప్రత్యాదానము విష
యములు. తేజో రజో అంశచేత వాగింద్రియమును సృ
ష్టించెను. స్థానము దానికి కంఠనాళము. అందుకు
దేవత అగ్ని. మాటలాడడము విషయములు. జలరజో
అంశచేత ఉపస్థేంద్రియమును సృష్టించెను. అందుకు
స్థానము లింగమూలము. అందులకు ప్రజాపతి దే
వత. ఆనందము విషయములు. పృథివి రజోంశచేత
పాయువింద్రియములను సృష్టించెను. స్థానము గుదము.
అందుకు మృత్యువు దేవత యగును. విసర్గ విషయము
లు. ఈ పంచ భూతములు రజోంశములను కలిపి
ప్రాణాదులను సృష్టించెను. క్షుత్పిపాసలు కలవి. అందు
కు స్థానము సర్వశరీరము. అందుకు సూత్రాత్మ
దేవత. శరీరధారణ ప్రయోజనము.

సకలేంద్రియములకు [illegible]
నాన సమానాలని పంచవృత్తులు కలవి. ప్రాణానకు స్థా
నము హృదయము. విశ్వసృష్టి దేవత. [illegible]
ము, అపానానకు స్థానము. మల మూత్ర మూలాధారము.
విశ్వసృష్టి దేవత. సర్వశరీర వ్యాపారము.

ఉదానానకు స్థానము కంఠము. [illegible] దేవత.
[illegible] వ్యాపారము. సమానానకు స్థానము నాభి.
జయుడు దేవత. భుక్తాన్నాదికముల సర్వశరీరము
నకు [illegible] వ్యాపారము. ఈ ప్రకారముగా
సూక్ష్మ ప్రపంచమును సృజించి స్థూల ప్రపంచమును సృష్టి
ంచుటకు బ్రహ్మాండమును [illegible] విష్ణువు,



సంహారమునకు రుద్రుడు, నియమించి అంతర్యామి
బ్రహ్మాండమును జీవులను ఆకాశాదులను నియమిస్తూ వాం
టిని ప్రవేశించి సర్వాంతర్యామి అయి పరమేశ్వరుడు
వుండెను.

బ్రహ్మాండపంచభూతముల యొక్క తమో
గుణ పంచీకృత పంచమహాభూతములను చేసి వాటి
వల్ల బ్రహ్మాండమును పిండాండాలను సృజించెను.
పదునాలుగు లోకాలు బ్రహ్మాండము. మనశరీరము
లు పిండాండములనబడును. ఆకాశాదిభూతములను సాంశల
ను రెండు రెండు భాగములుగా చేసి మొదటి భాగము
లు అట్లనే వుంచి, మిగిలిన రెండవ భాగములను మరల
నాలుగు భాగములు చేసినది.

ఆ నాలుగు చేసిన తర్వాత ఆకాశము యొక్క
నాలుగు భాగములను ఆకాశము వదిలిపెట్టి
వాయువు మొదలగు నాలుగు మొదటి భాగములు
లో కలిపినది. వాయువు యొక్క నాల్గు భాగములు
వాయువు వదిలిపెట్టి మిగిలిన నాల్గు భాగములను
మొదటి భాగములలో కలిపినది. ఈ విధముగా చేసి
నప్పుడు ఒకటి [illegible] మిగిలిన వాటిలో కలిపినది.

ఇది పంచీకరణము.

---

బ్రహ్మాండము యొక్క [illegible] అండములు
పుట్టుకకైన [illegible] విజ్ఞానములో [illegible] ప్రపంచమైన
జీవాంతర్యామి [illegible] ఇంద్రియములతో [illegible]
[illegible]
[illegible]

పిండాండములలో ప్రవేశించి అదియే తానే అనుకొని నేను జనించి తిని, బ్రాహ్మణుడను, మగవాడను, ఆడదానను, అని స్థూలశరీర ధర్మములను తన యందు ఆరోపించుకొనెను.

ఈ ప్రకారముగా జీవులు భ్రాంతి నొంది తమ యొక్క స్వరూపము తెలియక పుణ్య పాపములను చేయుచు స్వర్గ నరకములను అనుభవించుచుండిరి. పాపము చేయక అనేక జన్మలలోను పుణ్య కార్యములను చేసిన యెడల వారు శివుని అనుగ్రహము వలన సద్గురువును లభింపజేసికొందురు. అనగా ఆ ప్రభువు వారికి సద్గురువు కారకుడు.

శివ నియమించిన గురు శుశ్రూష, భక్తి యుంచి సేవించుచు గురువు చెప్పిన వాక్యమందు శ్రద్ధ చేసినయెడల అం నాలుగవ మును గురువు తెలుపును. గురువు యొక్క సహాయముచే తన యొక్క స్వరూపమును తెలిసికొని పంచకోశవిచారము, శరీరత్రయ విచారము అవస్థాత్రయ విచారము చేసి బ్రహ్మమందు ప్రపంచమును ప్రవిలాపించి స్వరూపమును ధ్యానించిన వారికి ముక్తి వచ్చును. సంసారము నశించును. పంచకోశములు అనగా, అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయములని ఐదు కోశములు.

కోశము అనగా కత్తి ఒర. ఆ కత్తిని ఒరలో కప్పియుంచినట్లు ఆత్మను కప్పి కాని ఆనందము యొక్క ఈ కోశములు ఉన్నవి. కనుక వానిని కోశములని పిలువబడును. అన్న వికారము అన్నమయము. మాతాపితలు (పితృలు) భక్షించిన అన్న వికార పరిణామము గనుక ఈ దేహము అన్నమయకోశము, ప్రాణవికా



రములు ప్రాణమయము. ప్రాణాపాన వ్యానోదాన సమానములు విజ్ఞాన వికారములు ప్రాణ వికారములు గనుక పంచ ప్రాణములు ప్రాణము, ప్రాణమయకోశము.

మనో వికారము, మనోమయము, మనోబుద్ధి చిత్త అహంకార కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాది వృత్తులు మనో వికారము గనుక ఈ వృత్తులు గల బుద్ధి మనస్సు దేహేంద్రియముల లోకొందు కాని, మనోమయకోశము. విజ్ఞాన వికారము, విజ్ఞానమయకోశము. విజ్ఞానము అనగా అహంకారము బుద్ధి అనబడే ఉపాధి చేతి కర్త అగును. దాని వికారము. అభిమానమంతయు అది విజ్ఞానమయకోశము అగును.

ఆనంద వికారము ఆనందమయకోశము. ఆనందము అనగా బ్రహ్మ అగును. బ్రహ్మ స్వరూప ఆనంద వికారము. ఆనందమయకోశము. బ్రహ్మకు వికారము అనగా ఉపాధి వల్ల వచ్చిన పరిచ్ఛేది. ఆ పరిచ్ఛిన్నమైన బ్రహ్మకు సముద్రములో మంచు ముంచినయెడల ఆ మంచులో ప్రవేశించిన నీరుకు నాలుగు వేల వచ్చినట్లు, బుద్ధిలో జాగ్రత్తు వలన పరిచ్ఛేదకమైన జీవ భావము వచ్చినది.

ఈ పరిచ్ఛిన్నమైన ఆనందమయకోశము. ఈ ఉపాధి నశించిన యెడల చెరువులోని నీళ్లకుండ బద్దలైతే నీళ్లు ఆ చెరువులోనే కలిసి యేకమైనట్టుల బ్రహ్మలో కలిసి పోవును. జీవుడు పంచకోశములను వానిని నేను కాను, నాయందు కల్పితములు అని భావించి శరీరత్రయ విచారము చేయవలెను. శరీరత్రయము అనగా స్థూల సూక్ష్మ కారణ శరీరములు.

అపంచీకృతభూతములవలన పుట్టినదేహమే సూక్ష్మశరీరము అని పిలువబడును. జ్ఞానేంద్రియపంచకము, కర్మేంద్రియపంచకము, ప్రాణాదిపంచకము, అంతఃకరణచతుష్టయము, విజ్ఞానము కూర్చినట్టిది.. అవిద్యాకామకర్మల కార్యములు అవియగును కూడిన సూక్ష్మశరీరము. ఇదియే లింగశరీరమనబడును. ఇది మోక్షపర్యంతము వచ్చుచున్నది. పరలోకాలకు జీవుడు వెళ్ళినప్పుడు కూడ దాని వెంట వెళ్ళుచున్నది. అట్టి ఆత్మజ్ఞానముచేత నశించుచున్నది. అవిద్య కారణశరీరము. ఈ మూడు శరీరములు కూడా నేనుగాను. అవి నాయందు కల్పితములు.

శరీరత్రయమందు సాక్షియగువాడను. అదిగనుకనేను సచ్చిదానందస్వరూపమైన బ్రహ్మను. అని భావించి అవస్థాత్రయము విచారించవలెను. అవస్థాత్రయము అనగా జాగ్రత్ స్వప్న సుషుప్త్యవస్థలు. అనగా మేలుకొనియుండుట జాగ్రదావస్థ. నిద్రలో వచ్చు కలలు స్వప్నావస్థ. నిద్ర యనునది సుషుప్త్యవస్థ.

జాగ్రదవస్థకు స్థూలప్రపంచమునకు అభిమాని విశ్వుడు. స్వప్నావస్థకు సూక్ష్మప్రపంచమునకు అభిమాని తైజసుడు. సుషుప్త్యవస్థకు అజ్ఞానమునకు అభిమాని ప్రాజ్ఞుడు. కోశపంచకము శరీరత్రయము అవస్థాత్రయము నేను గాను. నాకు వీటితో సంబంధము లేమియు లేదు. సాక్షిని. సచ్చిదానందస్వరూపమైన శివుడను అని భావించి, ప్రపంచప్రవిలాపన చేసెది. అది యెట్లాగనగా. పంచీకృత పంచమహాభూతాలవలన పుట్టిన బ్రహ్మాండ పిండములు పంచీకృతభూతములయందు లీనములౌను అని



32 భావించెది. పంచీకృతభూతాలు అపంచీకృతభూతముల యందు లీనములౌను. జ్ఞానేంద్రియ పంచక కర్మేంద్రియ పంచక ప్రాణాది పంచక అంతఃకరణ చతుష్టయ విజ్ఞానములు ఆయా కారణమైన సూక్ష్మభూతముల యందు లీనమై పోయెను.

పృథివి అప్పుల యందు లీనమై పోయెను. అప్పులు తేజస్సు యందు, తేజస్సు వాయువు నందు, వాయువు ఆకాశమందు, ఆకాశము అహంకారమందు, అహంకారము మహత్తత్త్వమందు, మహత్తత్త్వము అవ్యక్తమందు, అవ్యక్తము బ్రహ్మయందు లీనమై పోయెను.

ఇట్లు వెనుక ప్రపంచమును లయము చేసి తనను గా భావించవలెను బ్రహ్మకు వేరుగా లేనని భావించవలెను. నిత్యశుద్ధ బుద్ధ ముక్త సత్యపరమానంద అనంత అద్వయోఽహం శివోఽహం [illegible]..

కుడి కాలు కూర్చుండి [illegible] మనస్సును [illegible] కలిగియుండి, అలాంటి [illegible] వచ్చిన [illegible] ప్రకారముగా [illegible] ఘడియలు, రెండు ఘడియలు, [illegible] [illegible] కాని [illegible] బంధించి [illegible] ధ్యానము [illegible] వచ్చును.

ఇదియే సమాధి అనబడును. దీనివలననే జ్ఞానము పుట్టును. జ్ఞానమువలన లింగదేహ జ్ఞానము నశించును. అందువలన దీనివలన జ్ఞానాభ్యాసమై ముక్తి ప్రాప్తించును.

శ్రీమల్లింగమనేటి వంశీన బ్రహ్మదేవ మనీషికృతం। ఋక్షేపి దేవాలీస్థలీ ప్రాచ్యోక్తులా వ్రాయబడినది.

ఆ శ్రీ శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య, రఘునాథాశ్రమాచార్యుల కృష్ణకేశవానంద సరస్వతీ శిష్య శ్రీమల్లింగమనేటి వంశాంబునిధి సుధాకర మల్లశాస్త్రి నామంద బుధుడు గ్రహించుకొని ఆంధ్ర భాషా ముఖంబు వ్రాయబడిన దిఉ బడినది.

శ్రీగురు చరణారవిందార్పణమస్తు:-

సంపూర్ణము.

---

దేవా! కాంచన మూర్తి ప్రకటితైన లక్ష్మి మహాలక్ష్మీల తరుణ్యంశైన వహింపగా మదిలో దలంతుము. నైరాశ్యమరికొందరు ఆయతాంభోజ కలల మన బుద్ధులవేలసు ఘనతరాంగనా దీక్షా గ్గనలశైపై హారి ల్లై దేశాలున జరింపుచున్నవారు. వర లానాకారము పిగా భావింతుము. అట్టి పాలపు దర్శంబునకు మా. నిరీ విలాస మూర్తి నర్తనాసి కాగలుల నాట్య ప్రవృత్తి రంధ్రంబు బరపించి పరమపురుష సుమహితానంద మై పరంజ్యోతి స్వరూపిణియైన నిన్నుం బూజించి మరియూ మనమున ఎన్నటికిని మనిరింపము. _

---

Copied by:- K. Jayarama Rao.